

తుపాను ఫైటర్ రామకృష్ణకు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

తుపాను సమయంలో విద్యుత్ పునరుద్ధరణలో అత్యుత్తమ సేవలందించిన అధికారులను గుర్తించి ప్రభుత్వం సత్కరించింది. శనివారం అమరావతిలో మొంథా సైక్లోన్ ఫైటర్స్ అభినందన కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఎపిఇపిడిసిఎల్ ఎడిఇ టిబిఎస్.రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా ప్రశంసాపత్రం స్వీకరించారు. మొంథా తుపాను సమయంలో రంగంపేట మండల పరిధిలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో విశేష నిబద్ధత, సమర్థత ప్రదర్శించినందుకు ఈ గౌరవం దక్కిందని సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఎస్ఇ కె.తిలక్ కుమార్ తదితరులు రామకృష్ణను అభినందించారు.

రహ'దారుణాలకు' మోక్షమ్మెప్పుడో.?

- అధ్వాన్నంగా దర్శనమిస్తున్న రోడ్లు
- పెద్ద పెద్ద గుంతలతో పాట్లు
- ప్రమాదాల బారిన ప్రయాణికులు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం



జగ్గంపేటలో రోడ్డుపై వల వేసి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత వైసిపి ప్రభుత్వం రోడ్ల మరమ్మతుల విషయంలో పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. అన్ని ప్రాంతాల రహదారులను విస్మరించింది. దీంతో 2024 ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని సైతం మూటగట్టుకుంది. అయితే ఎన్నికల సమయంలో రోడ్ల దుస్థితిపై ధ్వజమెత్తిన కూటమి నేతలు ప్రస్తుతం వాటిని బాగు చేయడంపై శ్రద్ధ చూపలేకపోతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టి విధంగా పెద్ద ఎత్తున ప్రకటనలు చేసినప్పటికీ ఆచరణలో మాత్రం రహదారుల మరమ్మతుల విషయాన్ని పూర్తిగా పక్కన పెట్టేసింది. గతంలో జనసేన కార్యకర్తలు గుంతలు పడిన రోడ్ల వద్ద ఆందోళనలు చేశారు. బ్యానర్లు, ఫ్లకార్డులు సైతం ప్రదర్శించి రహదారులను బాగు చేయాలంటూ ఆందోళనలు నిర్వహించారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న అదే జనసేన పార్టీ నేతలు ప్రస్తుతం కనీసం నోరు మెదపని పరిస్థితి నెలకొంది.

చెరువులను తలపిస్తున్న రోడ్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 10,859 కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారులు (ఎన్‌హెచ్) 16, 216 ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రహదారులు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 3,060 కిలోమీటర్లు, తూర్పుగోదావరి జిల్లాలో 4,329, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3,466 కిలోమీటర్లు ఉన్నాయి. వీటి పరిధిలో 1300 కిలోమీటర్ల పైనే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నట్లు ఆయా శాఖల అధికారులు గతంలోనే గుర్తించారు. కొన్ని రోడ్లు బాగానే ఉన్నా ఎక్కువ వాహనాలు నడిచే రోడ్లు దారుణంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమ్మతులను తీవ్ర నిర్లక్ష్యం చేయడంతోనే అనేకమంది ప్రయాణికులు అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం కనీసంగా రోడ్ల గుంతలను పూడ్చింది అనుకుంటే ఆ పనులు నిర్వహించలేకపోతోంది. ఏవో కొన్నిచోట్ల అక్కడక్కడ కొన్ని గుంతలను పూడ్చినప్పటికీ వర్షాలకు మళ్లీ అవి పెద్ద పెద్ద గోతులు మయంగా మారిపోయాయి. దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గోతుల్లో పడి అనేకమంది కాళ్లు, చేతులు విరగొట్టుకుంటున్నారు. తలకు పెద్ద పెద్ద గాయాలు అవుతున్నాయి. ప్రాణాలను దక్కించుకున్న వారు కొందరైతే పలువురు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన జరుగుతున్న ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమని పలువురు ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామర్లకోట నుంచి రాజానగరం వెళ్లే ఎడిబి రోడ్డు పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా సూరంపాలెం నుంచి రాజానగరం మార్గం మధ్యలో పలుచోట్ల ఎడిబి రోడ్డు పనులు నత్తనడకన జరుగుతున్నాయి. దీంతో ఈ రోడ్డుపై వెళుతున్న ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని రామవరం నుంచి రాజుపాలెం రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా ఈ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు నరకం చవిచూస్తున్నప్పటికీ అధికారులు పట్టడం లేదు. అనేకసార్లు స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూకి విన్నవించినా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఆయనపై వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికులు ఇటీవల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. గుంతలు పడిన రహదారి చెరువును తలపిస్తుండడంతో వలవేసి చేపలను పడుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడికి చెందిన సామాజికవేత్త పాఠంశెట్టి సూర్యచంద్ర ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ తీరుని ఎండగట్టారు. సామర్లకోట నుంచి కాకినాడ వెళ్లే సుమారు 15 కిలోమీటర్ల రోడ్డు గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చిన్న చిన్న మరమ్మతులు చేపట్టినా మళ్లీ యథాస్థితికి చేరింది. పిఠాపురం మండలం ఎస్‌కె.పాలెం నుంచి పిఠాపురం వెళ్లే రహదారి సైతం పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తుంది. స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ గతంలో రహదారుల నిర్మాణంపై హామీ ఇచ్చినా నేటికీ నెరవేర్చలేదని పలువురు విమర్శిస్తున్నారు. అటు తుని నియోజకవర్గంలోని బీచ్ రోడ్డు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ మార్గంలో వందలాది హేచరీలు ఉండడంతో అనేకమంది ఉద్యోగులు, ఇతర ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఉండడం వల్ల గత ఏడాది కాలంలో సుమారు పదిమంది వరకు ప్రమాదాలకు గురై తీవ్ర గాయాలపాలై మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. 150 మందికి పైగా గాయాలయి ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. తొండంగి మండలం ఎల్లయ్యపేట వద్ద భారీ గుంతలు పడడంతో గ్రామస్తులు ప్రభుత్వానికి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. గుంతలో వలలు వేసి చేపలను పడుతూ తమ ఆందోళనల ద్వారా స్పందించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్డు ఎప్పటికప్పుడు ధ్వంసం అవుతుంది. పాలకులు హామీలు ఇస్తున్నా ఈ రోడ్డు దుస్థితి బాగు చేయడానికి ముందుకు రావడం లేదు. గొల్లప్రోలు, ఏలేశ్వరం, గండేపల్లి, సామర్లకోట, పెద్దాపురం, కరప, కాకినాడ రూరల్ ఇలా జిల్లాలో అన్ని మండలాల్లోనూ ప్రధాన రహదారులు మరమ్మతులకు గురైనప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. అధ్వానంగా మారిన రహదారులలో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు సాగిస్తున్న పలువురు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారు. వివిధ సందర్భాల్లో కాకినాడ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే నెలకు సగటున 23 మరణాలు సంభవిస్తున్నాయి.

స్పందించకపోతే ఉద్యమం



ఎన్నికలకు ముందు అడుగుకో గొయ్యి, గజానికో గుంత అనే నినాదంతో టిడిపి, జనసేన నేతలు రహదారులను నిర్మించాలని గత వైసిపి ప్రభుత్వాన్ని అందరం కలిసి దుమ్మెత్తి పోశాం. కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ వస్తుందని వెంటనే రోడ్లు నిర్మిస్తారని ఆశపడ్డ ప్రజలకు 16 నెలలవుతున్నా నేటికీ నిరాశే ఎదురైంది. అనేక రోడ్లు నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే జిల్లాలోని అందర్నీ కలుపుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

-పాఠంశెట్టి సూర్యచంద్ర, జగ్గంపేట నియోజకవర్గం

ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి -సీతానగరం, కోరుకొండ




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

కోరుకొండ, సీతానగరం మండలాల్లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం పర్యటించారు. రాపాక, మునగాల, శ్రీరంగపట్నం గ్రామాల్లో స్థానిక రైతులు, ప్రజలతో ముంపు సమస్యలపై మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి, ప్రతి సంవత్సరం తుపాన్ల వల్ల ముంపునకు గురవుతున్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ముంపు నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ అధికారులు తొర్రిగడ్డ, కూనవరం డ్రెయిన్‌లను వెడల్పు చేసే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్టు కలెక్టర్‌కు వివరించారు. 53 ట్యాంకుల పనులు చేపట్టవలసి ఉందని తెలిపారు. నష్ట నివారణ చర్యలపై అధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జె.శశిబిందు మాట్లాడుతూ పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వడానికి సోమవారం శాస్త్రవేత్తల బృందం సందర్శించనుందని వెల్లడించారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణనాయక్, ఇరిగేషన్ డిఇ పి.పురుషోత్తం, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇరిగేషన్ జెఇలు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కమిషనర్ రాహుల్ మీనా

నగరంలోని అర్హులందరికీ పింఛన్లు అందజేస్తున్నట్టు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. శనివారం ఉదయం 16వ వార్డు ఆవ వాంబే కాలనీలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి.. పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా పింఛనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సజావుగా పంపిణీకి ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ప్రశాంత వాతావరణంలో పింఛన్లు అందజేస్తున్నారన్నారు. సాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్ అందించేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ మాసపు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించే క్రమంలో నగరంలో 28,066 పింఛనుదారులకు ప్రభుత్వం రూ.12.39 కోట్లు విడుదల చేసిందన్నారు. సాయంత్రంలోపు 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సెక్రటరీ శైలజవల్లి పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులతో ఉపాధి

ప్రజాశక్తి-చాగల్లు

ఎపి సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం మండలంలోని ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు వారు పొందుతున్న వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిడదవోలులోని చిట్టి ఆటోమొబైల్, సంజీవ్ గాంధీ ఐటిఐ కాలేజ్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సంబంధిత ట్రేడుల్లో భాగంగా విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి హెచ్‌ఎంలు ఎన్‌వి.రమణ, ఉపాధ్యాయులు ఒకేషనల్ ట్రైనర్స్ పి.మధు, మహమ్మద్ అష్రఫ్ ఆఫ్రిన్ పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేలివెన్ను అన్నపూర్ణ విద్యాసంస్థల్లో శనివారం ఆర్ట్స్ అండ్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు కరస్పాండెంట్ నందిగం సీతారామయ్య తెలిపారు. ఎల్‌కెజి నుంచి ఇంటర్ విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆర్ట్‌లు, పెయింటింగ్‌లు, ప్రయోగాలు ప్రదర్శించారు. వాటిలో రోబోటిక్ టీచర్, ఎంఆర్ఐ స్కానింగ్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ సిస్టమ్, లేజర్ సెక్యూరిటీ సిస్టమ్, హైడ్రో పవర్ ప్లాంట్, రైన్ డిటెక్టర్ హౌస్, వైర్‌లెస్ పవర్ ట్రాన్స్మిషన్, మెటల్ డిటెక్టర్, లైట్ హౌస్, ట్రైప్స్ ఆఫ్ సీజన్స్, లిఫ్ట్ హౌస్, ఇండియన్ పార్లమెంట్, అయోధ్య రామ్ మందిర్, అన్నపూర్ణ స్కూలు మోడల్, పలు రకాల ఇళ్ల నిర్మాణం, పార్కులు, జంతు ప్రదర్శన శాలలు, పలు రకాల చేతితో తయారుచేసిన వస్తువులు వంటివి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యా సంస్థల డైరక్టర్ నందిగం భాస్కర రామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వసతి గృహంలో జడ్జి తనిఖీ

ప్రజాశక్తి-కొవ్వూరు

పట్టణంలో బాలికల సంక్షేమ వసతి జిల్లా తొమ్మిదో అదనపు సెషన్స్ జడ్జ్ ఎం.అనురాధ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం హాస్టల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరే అవకాశం ఏర్పడుతుందన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష

ప్రజాశక్తి-కొవ్వూరు

కొవ్వూరు 13న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా తొమ్మిదవ అదనపు సెషన్స్ జడ్జ్ ఎం.అనురాధ సూచించారు. శనివారం కొవ్వూరు కోర్టు హాల్లో పోలీస్, ఎక్సైజ్, ఫైనాన్స్ ప్రతినిధులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరుపక్షాల అంగీకారంతో కేసులు పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. రోజూ జరిగే లోక్ అదాలత్‌లో మధ్యవర్తుల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. జూనియర్ సివిల్ జడ్జ్ జి సాయికృష్ణ, బాలకృష్ణ, నాగ మురళీకష్ణ పాల్గొన్నారు.

పాస్టర్ అంత్యక్రియలకు సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

పోతవరానికి చెందిన పాస్టర్ పెనుమాక సురేష్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి తీరని లోటు అని గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సురేష్ అంత్యక్రియలకు ఎంఎల్ఎ రూ.20 వేల సాయం అందజేశారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంలో శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో అవినీతి నిరోధక చట్టాలు, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలపై ఒకరోజు కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎసిబి డిఎస్‌పి ఎం.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో అవినీతి కారణంగా ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి స్వచ్ఛత, నిబద్ధత, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలన్నారు. రెవెన్యూ, ట్రెజరీ, పోలీసు, పౌర సరఫరాలు, ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖల్లో ప్రజా సేవలు అందుబాటులోకి రావాలంటే అవినీతి లేని పరిపాలన అవసరమని పేర్కొన్నారు. ఎఒ ఎం.సుజాత, ఎన్‌వి.భాస్కరరావు, డి.వాసుకృష్ణ, వై.సతీష్ పాల్గొన్నారు.

తుపాను బాధితులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-నల్లజర్ల

తుపాను కారణంగా దూబచర్లలో నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన నిత్యవసర సరుకులు ఇంటికి 25 కేజీల చొప్పున శనివారం పంపిణీ చేశారు. రేషన్ బియ్యం, చక్కెర, కందిపప్పు, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, నూనె ప్యాకెట్లను సర్పంచ్ తాడిగడప బాలయ్య ద్వారా శనివారం దూబచర్ల, కొత్తగూడెం కాలనీలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి కౌసల్య ఎంపిక

ప్రజాశక్తి -గోపాలపురం



మాక్ అసెంబ్లీకి ఎంపికైన కౌసల్యతో ఉపాధ్యాయులు

రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి రాజంపాలెం హైస్కూల్ విద్యార్థిని బుడ్డిగ కౌసల్య ఎంపికైనట్టు ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నవంబర్ 26న అసెంబ్లీలో మాక్ అసెంబ్లీని విద్యార్థుల చేత నిర్వహిస్తారని, విద్యార్థులే ఎంఎల్ఎలుగా అసెంబ్లీలో వ్యవహరిస్తారని తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన పోటీల్లో రాజంపాలెం హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని బుడ్డిగ కౌసల్య విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. నవంబర్ 26న రాష్ట్ర అసెంబ్లీలో కౌసల్య గోపాలపురం ఎంఎల్ఎగా వ్యవహరిస్తుందని తెలిపారు. హెచ్‌ఎంలు పి.వెంకట పద్మ, మడిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శేషారత్నం, పొడయం భవాని విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

నిడదవోలు ఎంఎంసి ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి -నిడదవోలు



ప్రమాణ స్వీకారం చేసిన ఎంఎంసి ఛైర్మన్, సభ్యులు

నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఎఎంసి గౌరవాధ్యక్షులు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్మన్‌గా గాలింకి జిన్నాబాబు, వైస్ ఛైర్మన్‌గా పువ్వల రతీదేవి, పలువురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ త్వరలోనే నిడదవోలులో మార్కెట్ యార్డు, రైతు బజార్ ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే అందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌లో అపరిష్కతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి, రైతాంగం సమస్యల పరిష్కారానికి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కృషి చేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఛైర్మన్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జిల్లా అగ్రిగ్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఎం.సునీల్ వినయ్, ఎఎంసి సెక్రెటరీ కె.హరిబాబు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవం

భాష ప్రాతిపదిక ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివని పలువురు కొనియాడారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

పెరవలి మండలం ముక్కామల శాఖాగ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లైబ్రేరియన్ ఎం.వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

తాళ్లపూడి బస్టాండ్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యండపల్లి శేఖర్ మాట్లాడారు.

నిడదవోలు ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉండ్రాజవరం మండలంలోని పలు కార్యాలయాల్లో రాష్ట్రావతరణ దినోత్సవం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎఒ రామారావు, డిప్యూటీ ఎంపిడిఒ ఆంజనేయ శర్మ, టిఎ కాంతారావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -గోపాలపురం

రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా అమ్మకాలు జరపాలని ఎఎంసి ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు అన్నారు. శనివారం చిట్యాలలో కొవ్వూరు ఎడిఎ చింతల శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు గద్దె హరిబాబు ఆధ్వర్యంలో ఎఎంసి ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస మద్దతు ద్వారా, ధాన్యం సొమ్మును త్వరితంగా పొందే సౌకర్యాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పొందవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సోమవారం యథాతథంగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నవంబర్ 3న యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కు రాకుండా వారి డివిజన్, మండల కేంద్రంలో, గ్రామ వార్డు సచివాలయాల్లో అర్జీలు అందజేసి సమస్య పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ప్రజలు తమ అర్జీలను 1100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు లేదా meekosam.ap.gov.in తెలియ జేసే అవకాశం ఉందని తెలిపారు. గతంలో అందచేసిన అర్జీల పరిష్కార స్థాయి తెలుసుకునేందుకు 1100కు ఫోన్ చేసి పరిష్కార స్థితి తెలుసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రధాన కార్యాలయాల్లో నిర్వహించే పిజిఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికే రానవసరం లేదని తెలిపారు.

జిల్లావ్యాప్తంగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లావ్యాప్తంగా శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. మొత్తం 2,35,031 మందికి రూ.103.17 కోట్లు పంపిణీ చేయడం కోసం, 4975 మందిని నియమించి, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నాటికి 88 శాతం మంది లబ్ధిదారులకు ఇంటి వద్దనే పంపిణీ పూర్తయినట్టు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కోరుకొండ మండలం బురుగుపూడిలోనిరామాలయం వీధిలో నివసిస్తున్న రేలంగి తాతారావుకు ఇంటి వద్ద కలెక్టర్ కీర్తి చేకూరి వృద్ధాప్య పింఛన్ రూ.4,000 అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాతారావుతో మాట్లాడారు. ప్రతినెలా ఇంటి వద్దకే పింఛను అందుతోందా, సొమ్ము తగ్గించి ఇస్తున్నారా, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, ఎంపిడిఒ బి.అశోక్ కుమార్, తహశీల్దార్ సుస్వాగతం పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆల్కాట్ గార్డెన్స్ వద్ద తుపాను పునరావాస కేంద్రాల్లో ఉన్న 28 కుటుంబాలకు ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. గతంలో కూడా విపత్తు సమయంలో ప్రభుత్వం ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలూ కల్పించిందని తెలిపారు. కాతేరు, ధవళేశ్వరం, హుకుంపేట, వేమగిరి ప్రాంతాల్లోని ముంపు బాధిత కుటుంబాలందరికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్టు తెలిపారు. తహశీల్దార్ పాపారావు, డిటి నాగలక్ష్మి, పాల్గొన్నారు.

నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-కడియం



చేనేత కార్మికులతో మాట్లాడుతున్న పట్టియ్య

తుపాను కారణంగా కష్టాలు ఎదుర్కొంటున్న మండలంలోని దుళ్ల, వీరవరం, మురమండ, పొట్టిలంక గ్రామాల్లో చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య కోరారు. శనివారం ఆయా గ్రామాల్లోని నేతన్నల ఇళ్లకు వెళ్ళి పరిశీలించారు. కడియం మండలంలో సుమారు 2 వేలు చేనేత కుటుంబాలు ఉన్నాయని, చేనేతకు వాతావరణం అనుకూలించక, మగ్గం గోతుల్లో నీరు చేరి నేతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనులు లేక ఆకలితో అల్లాడే పరిస్థితి వచ్చిందని, అసలే రెక్కాడితే గాని డొక్కాడని చేనేత కార్మికుల పరిస్థితి తుపాను కారణంగా మరింత దీనస్థితికి చేరిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నేతన్న నేస్తం రూ.25 వేలు విడుదల చేయాలని, తక్షణ సాయంగా బియ్యం, నిత్యవసర సరుకులు, ప్రతి మగ్గం కలిగిన కుటుంబానికీ రూ.2 వేల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. బుట్టే వెంకటకృష్ణవేణి, బుట్టే సుబ్బారావు, గుత్తి సత్యనారాయణ, ఉట్టి సత్యనారాయణ, యర్రా సాంబశివరావు, బల్ల లోవరాజు, వీర లింగేశ్వరరావు, బల్ల సుబ్బరాజు, బల్ల నాగ భవాని ఉన్నారు.

నేరాలు ఘోరాలు

కోటిపల్లిలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కోటిపల్లి రేవులో వల్లుం భాస్కరరావుకి చెందిన హోటల్, ఆ వెనక గల ఇల్లు శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. భాస్కరరావు అమ్మ వల్లం వెంకటరత్నం వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఇదే సమయంలో కుమారుడు మంచినీళ్లకు వెళ్లగా, కోడలు ఆస్ప త్రికి వెళ్లడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదంలో రెండు కుటుంబాలు నిరా శ్ర యులయ్యారు. సంఘటనా స్థలాన్ని అధికారులు పరిశీలించారు రామచం ద్రపురం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. బాధితులను ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

బాధితులకు మంత్రి సాయం

కె.గంగవరం మండలం కోటిపల్లి లో జరిగిన అగ్నిప్రమాదంలో బాధితులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం రాత్రి రూ.20 వేలు, నిత్యా వసరాలు, దుస్తులు అందజేశారు.

గుర్తు తెలీని మృతదేహం లభ్యం

ప్రజాశకి - యు.కొత్తపల్లి

సముద్ర తీరం ఒడ్డుకు ఒక గుర్తుతెలియని మృతదేహం కొట్టుకు వచ్చిందని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కోనపాపపేట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పార్వతీ పరమేశ్వరి హేచరీ సమీపా సముద్రపు గట్టు రాళ్ల గుట్ట మధ్యలో ఇరుక్కొని కుళ్ళిన పురుషుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. విఆర్ఓ ఇచ్చిన సమాచారంతో సంఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. తుపాను ప్రభావంతో సముద్రంలో కొట్టుకొచ్చి రాళ్ళల్లో చిక్కుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు ఆయన తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోకవరం

ఆర్‌టిసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగవరం మండలం జడేరు గ్రామానికి చెందిన షేక్ సాయిబాబా(35) తన గ్రామానికి వెళ్లేందుకు కొత్తపల్లి బస్‌స్టాప్ వద్ద ఉండగా ఆర్‌టిసి బస్సు సాయిబాబాను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనంకు ఫోన్ చేయడగా వాహనం వచ్చేసరికే సాయిబాబా మృతి చెందినట్టు వాహన సిబ్బంది తెలిపారు

పెయింటింగ్ పనికి వెళ్తూ మృతి

ప్రజాశక్తి - సీతానగరం

తెలంగాణలో పెయింటింగ్ పని నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్న సీతానగరం గ్రామానికి చెందిన పొట్నూరి అరుణ్ కుమార్ రైలు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం తెల్లవారుజామున తెలంగాణలోని ఖమ్మం జిల్లా మధిర రైల్వే స్టేషన్ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మధిర రైల్వే స్టేషన్ దగ్గరలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మరణించినట్టు తెలిసంది. యువకుడి మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

తుపాను సహాయక చర్యలపై ప్రజాప్రతినిధులకు అభినందన

ప్రజాశక్తి - యంత్రాంగం

డాక్టర్‌బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల సంభవించిన మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రభుత్వ సూచించిన చర్యలను అవలంబిస్తూ ప్రజాప్రతినిధులు చేపట్టిన సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా శనివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిలా ఎంపీ, మంత్రి, ఎంఎల్ఎలకు జ్ఞాపికలను అందజేశారు.

అమలాపురం : తుపాను ప్రభావిత ప్రాంతాలలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ సేవలు ప్రశంసనీయమని సిఎం నారా చంద్రబాబు అన్నారు. తుపాను తీరం దాటే సమయంలో మంగళవారం అర్ధరాత్రి వేళ అంతర్వేది పునరావాసానికి చేరుకుని అక్కడ ఉన్న వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచినందుకు సిఎం చంద్రబాబు ఎంపీ హరీష్‌ను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు. తనపై నమ్మకంతో గెలిపించిన జిల్లా ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని ఎంపీ హరీష్ పేర్కొన్నారు. **రామచంద్రపురం:** మొంథా తుపానులో మెరుగైన సేవలు అందించినందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సిఎం నారా చంద్రబాబు ప్రశంసించారు. అనంతరం మంత్రికి ప్రశంసాపత్రం అందజేసి, జ్ఞాపికతో సత్కరించారు. కోనసీమ జిల్లా మంత్రి సుభాష్ ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లా లోనూ మెరుగైన సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారని మంత్రి సుభాష్ కార్యాలయం శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. **రాజోలు:** మొంథా తుపానును రాజోలు నియోజకవర్గం లో ఎదుర్కొని ప్రజలకు ఏ ఇబ్బంది కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని, అనంతరం ఒక్కరోజు వ్యవధి లోనే నియోజకవర్గాన్ని యథా స్థితికి తీసుకురావడంలో కృషి చేసిన ఎంఎల్ఏ దేవ వరప్రసాద్ సిఎం చంద్రబాబు చేతుల మీదుగా శనివారం అమరావతి లో సైక్లోన్ ఫైటర్ మెమంటోను అందుకున్నారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ తుపాను ను విపత్తును ఎదుర్కొని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్ అధికారులు, పోలీస్ సిబ్బంది చేసిన కృషి అభినందనీయమన్నారు. **ముమ్మిడివరం**: మొంథా తుపాను సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు విశిష్ట సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ప్రశంసించారు. అధికార యంత్రాంగం ద్వారా ప్రజలకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవ డమే కాకుండా, సమర్ధ వంతమైన సేవలు అందించిన ఎంఎల్ఏ సుబ్బరాజును శనివారం సిఎం క్యాంప్ చంద్రబాబు చేతులు మీదుగా మొంథా ఫైటర్ పురస్కారం అందించి సేవలను అభినందించారు. **పి.గన్నవరం:** తుపాను ప్రభావిత ప్రాంతాలలో పి.గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ సేవలు అభినందనీయమని సిఎం చంద్రబాబు ప్రశంసించారు. బాధితులకు ఆయన అందించిన సేవలు పట్ల చంద్రబాబు ఎంఎల్ఏను అభినందిస్తూ జ్ఞాపిక అందజేశారు. **కొత్తపేట:** మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కొత్తపేట నియోజకవర్గ ఎంఎల్ఏ బండారు సత్యానందరావు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సిఎం చంద్రబాబు నాయుడు ఎంఎల్ఏకు ం ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



విలసవిల్లిలో కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

పిపిపి విధానంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతోనే వాటిని కాపాడుకోవాలని జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు పిలుపునిచ్చారు. వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో శనివారం విలసవిల్లిలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి వైద్య విద్య అనేది పేదలు అందని ద్రాక్షలా కూటమి ప్రభుత్వం తయారు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, గొల్లవిల్లి సర్పంచ్, వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, వైసిపి నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గెడ్డం కిరణ్ కుమార్, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్ ,ఐటి విభాగం మండల అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుపానుతో రైతులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అమలాపురం నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ కోరారు. శనివారం కిత్తనచెరువులో నేలకొరిగిన వరి పంటలను ఆయన పరిశీలించారు.

నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం వెల్ల, కందులపాలెం, తాటిపల్లి, నరసాపురపు పేట, ఓదూరు, చోడవరం గ్రామాల్లో పడిపోయిన పంట చేయాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, ఎంపిపి అంబటి భవాని తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపేట

డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు గంటి విద్యార్థులు ఇద్దరుఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం అక్కిరెడ్డి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరిని హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బండారు శ్రీనివాసరావు, కెఎస్ఎన్ఎన్.ప్రతాప్ కుమార్, జి.ఇందిర అభినందించారు.

నేలకొరిగిన అరటి తోటల పరిశీలన

ప్రజాశక్తి - రావులపాలెం

మండలపరిధి వెదిరేశ్వరంలో జిల్లా ఉద్యానవన అధికారి బివి.రమణ, ఆర్‌డిఓ శ్రీకర్‌తో కలిసి మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన అరటి తోటలను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శనివారం పరిశీలించారు. నష్టపోయిన ఉద్యాన పంటలను గుర్తించి నివేదికను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బియం.ముక్తేశ్వ రరావు, హార్టికల్చర్ అధికారి కోటేశ్వరరావు, ఎంపిడిఓ సిహెచ్. సుబ్రహ్మణ్యం, ఎంఆర్ఐ సూర్యాకాంతం, విఆర్ఓ విజయనిర్మల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



శానిటేషన్ పనులు చేయిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

తొండవరంలో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి - అంబాజీపేట

మొంథా తుఫాన్ కారణంగా శానిటేషన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో అంటు వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా తొండవరంలో శనివారం శానిటేషన్ చేయించి బ్లీచింగ్ చల్లించినట్లు సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అంటువ్యాధులు వ్యాపించకుండా చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో అంటు వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యగా కామనగరువు గ్రామ పరిధిలో శనివారం శానిటేషన్ చేశారు. విక్టోరియా పేట నుంచి, బాలయోగి కాలనీ, నక్కా వారిపేట నుంచి బ్లీచింగ్ చల్లారు. ఈ శానిటేషన్ కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్, వార్డు సభ్యులు కుంచె దుర్గా అనిల్, చొల్లంగి దేవీ శ్రీను, కార్యదర్శి సూరపరాజు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ పర్యవేక్షించారు.

నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కొంకాపల్లికి చెందిన కంచిపల్లి శ్రీను ఇటీవల దారుణ హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు శనివారం కొంకాపల్లి వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మృతుడి సోదరుడు మీడియాతో మాట్లాడుతూ తన సోదరుడిని అత్యంత పాశవికంగా హత్య చేశారని తెలిపాడు. ఘటన జరిగి 5 రోజులు కావొస్తున్నా పోలీసులు ఇంకా నేరస్తులను అదుపులోకి తీసుకోలేదని అన్నాడు. 24 గంటల్లో నిందితులను అదుపులోకి తీసుకోకపోతే తమ ఆందోళనను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో ఘటనా స్థలానికి చేరుకున్న అమలాపురం డిఎస్‌పి పసాద్ మతుడి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలతో చర్చించి నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు.. టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కాశీబుగ్గ ఘటనపై మంత్రి దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట లో 9 మంది మృతిపై మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆలయ అధికారులకు ఆదేశించారు.

జనార్ధన స్వామిని దర్శించుకున్న పారిశ్రామికవేత్త కనకదుర్గారావు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు జనార్ధన స్వామిని శనివారం పారిశ్రామికవేత్త వైట్ల కనకదుర్గారావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వైట్ల దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో బొబ్బ రాం బాబు, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

రవి కుమార్ దీక్షకు పలువురి సంఘీభావం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్ టిసి బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించి, బస్సులను నడపాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవికుమార్ చేపట్టిన రిలే దీక్ష కొనసాగింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సమైఖ్యాంధ్ర శిబిరం వద్ద రవి కుమార్ చేస్తున్న రిలే దీక్ష శనివారం 22 రోజుకు చేరుకుంది. ఈ దీక్ష నుద్దేశించి రవికుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌కు బస్సులు రాకపోకలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆదివారం నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టి దీక్షను కొనసాగిస్తానని హెచ్చరించారు. సంఘీభావ దీక్షలో పోతుల భారతి, దొగ్గ పుష్పావతి, పోతుల సుందరరావు, గోడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పునఃప్రారంభానికి యంత్రాంగం చర్యలు

రవి కుమార్ చేస్తున్న దీక్ష తో బస్టాండ్ పునః ప్రారంభానికి యంత్రాంగం చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. శనివారం అమలాపురం డిపో మేనేజర్ డీఎల్ ఎన్ శర్మ ముమ్మిడివరం బస్టాండ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే బస్‌స్టాండ్‌ను పున ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బస్టాండ్ లో సౌకర్యం లేక రోడ్డు పైనే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బస్టాండ్ లో ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసి, బస్సులరాకపోకలకు అవసరమైన రోడ్లు, బస్టాండ్ భవనం అభివృద్ధి పనులు పూర్తి చేసి త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అమలాపురానికి చెందిన బొంతు వెంకట సుబ్బారావు, మంగాదేవి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ 11,111, పొదలాడవాసులు ఉండ్రు మంగాదేవి రూ.10,116లు విరాళముగా సమర్పించా రని ఆలయ సహాయ కమిషనర్ ఎం. సత్యనారాయణ రాజు తెలిపారు వీరికి స్వామి వారి చిత్రపటాలు అందజేశారు.

వీరవల్లిపాలెంలో గ్రామసభ

ప్రజాశక్తి - అయినవిల్లి

వీరవల్లిపాలెం గ్రామ ంలో శనివారం సచివాలయ కార్యాల యంలో సర్పంచ్ సలాది బుచ్చిరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the 3rd Addl. District Judge, Kakinada
E.P. No. 31/2025 in O.S. No. 123/2014

Between:
Dadala Nagamani ...D.Hr/Plaintiff
AND
Palika Seshu, S/o. Veeranna, aged 52 yrs, Nil, D.No. 3-9-7, Recherlapeta, Kakinada. ...J.Dr/Defendant

Hg: 03-11-2025

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం పై కేసును శ్రీ కోర్టు వారు ది. 03-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు వాయిదా వేసినారు. అట్లు మీరు హాజరు కానిచో ఎక్స్‌పార్టీ అగుదురు.

A.V.Ch.S.S.Murthy
Smt. A.Satyavathi
A.Sidhvi Ramana Kashyap
Advocates, D.No.67-3-13/A
Ashok Nagar, Kakinada
Cell: 9848338335

3 నుంచి ఎస్ఎంఎస్ఇపై అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - ఆలమూరు

సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల(ఎస్ఎంఎస్ఇ)పై ఈ నెల 3వ తేదీ నుంచి అవగాహనా సదస్సులు జరుగుతున్నాయని వీటికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు హాజరవుతారని ఎంపిడిఓ ఎ.రాజు తెలిపారు. 3న చెముడులంక శ్రీకృష్ణదేవ రాయ కాపు కళ్యాణ మండపంలో సదస్సు నిర్వహించేందుకు శనివారం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - మామిడికుదురు

గెయిల్ ఇండియా లిమిటెడ్ తాటిపాక వారి ఆధ్వర్యంలో శనివారం పాశర్లపూడి హై స్కూల్ నందు విద్యార్థులకు విజిలెన్స్ పై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా గెయిల్ ఇంచార్జ్ శ్రీ. ఎస్వీ మూర్తి డిజిఎం మాట్లాడుతూ అవినీతి పై పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు విజి లెన్స్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు కార్యక్రమంలో .సుధీర్ కుమార్, సీనియర్ మేనేజర్ సిలం తదితరులు పాల్గొన్నారు

పేరు మార్పు

నేను దుమ్ముల గంగాద్రి, తండ్రి: యరకయ్య, డోరు నెంబరు: 1-110/1, పాత ఎస్.సి. పేట, భోగాపురం గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

నా యొక్క కూతురు **దుమ్ముల బేబి** (పాత పేరు)ను **దుమ్ముల అలేఖ్య** (కొత్త పేరు) గా మార్చుకున్నాం. ఇకమీదట నా కూతురు పేరును అన్ని ప్రయోజనాలు కోసం **దుమ్ముల అలేఖ్య** (కొత్త పేరు)గా అని పిలుస్తారు.

సవరణ

ది. 27-9-2025వ తేదీన ప్రజాశక్తి తూర్పుగోదావరి జిల్లా 6వ పేజీలో ప్రచురించబడిన **జి.దిలీప్ కుమార్ గారి ఒరిజినల్ దస్తావేజు నెం. 5245/2017, dt. 23-9-2017 ప్రకటనలో రాజానగరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో** అని వేయుటకు బదులుగా **పిడింగొయ్య సబ్‌రిజిస్ట్రార్ వారి ఆఫీసులో** అని పొరపాటుగా ప్రచురించబడినది. దానికి బదులుగా **దస్తావేజు నెం. 5245/2017, dt. 23-9-2017 రాజానగరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో** అని సరిచేసి చదువుకొనగలరు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

జి.దిలీప్‌కుమార్
సెల్: 9176099143

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి. నెం.10999/2020-ఎ16 తేది.31-10-2025

వేలం నోటీసు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ దిగువ తెలిపిన ప్రదేశములలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ యొక్క 56 కొబ్బరిచెట్లు ఫలసాయమును ఒక సంవత్సరము కాలమునకు అనగా ది. 15-11-2025 తేది నుండి 14-11-2026 వరకు ఫలసాయము అనుభవించు గుత్తహక్కులు మంజూరు చేయు నిమిత్తం ది. 11-11-2025వ తేదీన ఉదయం గం॥ 11.00లకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	ఫలవృక్షము వివరములు	మొత్తం చెట్లు	రాజమహేంద్రవరం నగరపాలక సంస్థవారు సిఫార్సు చేయబడిన ప్రారంభ ధర (సంవత్సరమునకు)	ధరావత్తు రుసుము (రూ.)	సాల్వెన్సీ (రూ.)
1	స్వరాజ్యనగర్ పార్కు, వర్మి కంపోస్ట్ యూనిట్	20	రూ.45,000/-	రూ.11,500/-	రూ.25,000/-
2	ఐ.ఓ.సి.ఎల్. కాలనీ	22			
3	స్వరాజ్యనగర్ పార్కు, క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి సమీపమున	8			
4	సూర్యనమస్కార పార్కు, లాలాచెరువు	3			
5	ఆనం కళాకేంద్రం, సుబ్రహ్మణ్య మైదానం	3			

వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తిగా ఉన్న పాటదారులు డిపాజిట్టు సొమ్ము నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ (కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున) మరియు నిర్దేశించిన సొమ్ముకు సాల్వెన్సీ సర్టిఫికెట్‌ను పాటకు ముందు సమర్పించవలెను.

ధరావత్తు నిమిత్తం చెల్లించిన డి.డి. మరియు సాల్వెన్సీ తెచ్చువారు తమ యొక్క ఫొటో మరియు సంతకములతో కూడిన గుర్తింపు కార్డు ఈ కార్యాలయమునకు దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను. ఏ కారణము తెలుపకయే వేలమును వాయిదా వేయుటకు లేదా రద్దుపరచుటకు నగరపాలక సంస్థ, కమిషనరు వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ ఆఫీసరు-1 గారిని సంప్రదించవచ్చును.

షరతులు: 1) వేలము నందు పాల్గొనదలచినవారు తమ ఫొటో మరియు సంతకముతో కూడిన ఆధార్ కార్డు అందచేసి వేలం నందు పాల్గొనవలెను. ఇతరులకు ఆథరైజేషన్ ఇచ్చుట అనివార్యమైనప్పుడు అట్టి ఆథరైజేషను నోటరీ అఫిడవిట్ ద్వారా (ఫొటో, పూర్తి చిరునామాతో సహా) సమర్పించవలెను. ఇతరులు ఎవ్వరికీ అనుమతి లేదు.
2) వేలం ఖాయపరచిన తదుపరి గుత్తదారుడు గుత్త సొమ్మును ఏడు (7) రోజులలో చెల్లించవలెను.
3) గతములో పాడుకొని కోర్టు కేసులు ఉన్న వారు మరియు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఏ విధమైన బకాయిలు ఉన్న వారు పాటలో పాల్గొనుటకు అనర్హులు.

సం/- **కమిషనరు**
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

పాఠశాలలో మాక్ ఎలక్షన్

ప్రజాశక్తి - రావులపాలెం

మండలపరిధి పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్ ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బైర్రాజు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని ఎన్నికల ప్రక్రియను అనుసరించి ఓటర్ల నమోదు, ప్రచారం, ఓటింగ్, లెక్కింపు మొదలైన అన్ని దశలు ఎన్నికల విధానాన్ని అనుసరించి మాక్ ఎలక్షన్ నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ ఒక ముఖ్యమైన ప్రక్రియని ఇంత బాగా నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులను పాఠశాల సిబ్బందిని సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.

పేరు మార్పు

పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణానికి చెందిన **జామి హర్షిణి,** తండ్రి: జామి ప్రకాష్ తన కుమార్తె పేరు ఆధార్ కార్డ్ నందు **జామి చిన్నారి** గా తప్పుగా నమోదు కాబడినది. తన అసలు పేరు **జామి హర్షిణి** గా పదవ తరగతి సర్టిఫికెట్ నందు ఉన్నదని తెలియజేయుచున్నాను.

జామి ప్రకాష్
డోర్ నెం. 10-1-43,
పెద్దాపురం మండలం, పెద్దాపురం
సెల్: 7093218497

పాస్‌పోర్టు పోయినది

చిరతపూడి శివారు, కొంబత్తులవారి పేట చెందిన బీర వెంకటలక్ష్మి అనునేను మా ఇంటి వద్ద నుండి అంబాజీపేట జిరాక్స్ నిమిత్తం మోటర్స్ సైకిల్ మీద వెళుతుండగా దారి మధ్యలో నెంబర్ **M1136537** పాస్‌పోర్టు పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ అందజేయగలరు.

బీర వెంకటలక్ష్మి
W/o. రామకృష్ణ
కొంబత్తులవారి పేట, చిరుతపుడి శివారు
అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7673979984

డాక్యుమెంటు పడిపోయినది

పాము S.గౌరీ వరప్రసాద్, S/o. వెంకట్రావు, డో.నెం: 2-22, శానిపల్లిలంక శివారు, పొట్టిలంక, అయినవిల్లి మండలంకి చెందిన నేను ది. 9-08-2025వ తేదీన మా ఇంటి దగ్గర నుండి అయినవిల్లి జిరాక్స్ తీసుకొనుటకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం నగర పంచాయతీలో S.No. 364-2, స్థలమునకు సంబంధించిన ముమ్మిడివరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్టర్ కాబడిన **డాక్యుమెంట్ ది. 02-09-2023 దస్తావేజు నెం. 4733/2023** గల డాక్యుమెంటును తీసుకుని బైక్‌పై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో జారి పడిపోయినది. దొరికిన వారు ఈ అడ్రస్‌కు అందజేయగలరు.

పాము S.గౌరీ వరప్రసాద్
S/o. వెంకట్రావు, డో.నెం. 2-22,
శానిపల్లిలంక శివారు, పొట్టిలంక, అయినవిల్లి మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్: 9704113772

మహారాజశ్రీ అమలాపురం సివిలు జడ్జి (సీనియరు డివిజన్) వారి కోర్టులో
E.P. 19/2020, O.S. 152/2003 (S.C.J.C., భీమవరం)

Between:
DHr: రెడ్డి అండ్ రెడ్డి Imports and Exports, రి.బై ఇట్స్ మేనేజింగు పార్టనరు: జి.ఆర్.కె.రెడ్డి, భీమవరం

Vs

JDrs: 2. కట్టా నానాజి, తండ్రి: లేటు శ్రీహరి, గోడిలంక, అల్లవరం మండలం.
3. కట్టా బ్రహ్మాజీ, తండ్రి: లేటు శ్రీహరి, గోడిలంక, అల్లవరం మండలం.

పైన పేర్కొన్న E.P. గ్రంధములో 2, 3 JDrs అయిన మీకు వేలం నోటీసులు ఎన్నిసార్లు పంపినప్పటికి డిక్రీ అమలు విషయము తెలిసివుండి డిక్రీ బాకీ ఎగవేయు దురుద్దేశ్యముతో బుద్ధిపూర్వకముగా నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీపై అమలు జరగవలసిన వేలం నోటీసులు ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం **ది. 13-11-2025వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున వాయిదా తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై స్వయముగా గాని, వకీలు ద్వారా గాని ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు E.P. గ్రంధము తీర్మానించబడును.

వి.నాగేశ్వరరావు
DHr తరపు అడ్వకేటు
అమలాపురం
అమలాపురం
ది.31-10-2025
సెల్: 9948882983

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.391/2023 in O.S.No.342/2023

వాది / పిటీషనర్ :
Budda Raju Venkata Narasimha Raju
ప్రతివాది/రెస్పాండెంట్ :
Padamati Venkateswara Rao & 3 Others
3వ ప్రతివాది/రెస్పాండెంట్:
Padamati Prasantha Kumar, S/o.P.Venkateswara Rao, Male, Aged 39 Yrs, Pvt. Employee, R/o.D.No.1-310, Kotimaraka, Bellampudi Village, P.Gannavaram Mandal, Dr.B.R.Ambedkar, Konaseema District, A.P. Pin.533274. KJCJC.

పై నెంబరు దావా గ్రంథములో 3వ ప్రతివాది/రెస్పాండెంట్ I.A. Notice & దావా సమనులు పంపినను అందుకొనక సదరు 3వ ప్రతివాది /రెస్పాండెంట్ Avoid చేయుచున్నారు. ది.20-11-2025 ఉదయం 10.30 లకు పై శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలుపుకోనిచో సదరు ప్రతివాది /రెస్పాండెంట్ పై Exparte ఉత్తర్వులు జారీ చేయుటకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

Alluri Sivaji Raju, Advocate,
D.No.24-11-7/1, Court Street,
Srirampuram, Bhimavaram.
Date:31-10-25
Cell: 94402 21139

రహదారి నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

వాహనదారులందరూ రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్ఐ జి.నరేష్ హెచ్చరించారు. 216 జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ సెంటర్ కూడలి లో ఆయన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా శనివారం రాత్రి వాహనాలను విస్తత తనిఖీలు నిర్వహించారు.

NOTICE

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE V ADD. CIVIL JUDGE (JUNIOR DIVISION): KAKINADA
I.A.364/2025 in O.S.No.643 of 2025

Between :
1) Gunda Mutyalarao
2) Gunda Sathibabu ..Petitioners/Plaintiffs
and
1) Kamireddy Anitha
2) Velugubantla Satyanarayana Murthy
3) Kamireddy Chakrarao ...Respondents/Defendants

To,
Velugubantla Satyanarayana Murthy, S/o.Muniyya, aged 70 years, R/o.Door No.43-3-11, Vijaya Rice Mill area, Tilak Street, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District., Kakinada Junior Civil Judge Court Jurisdiction.
(Respondent No.2/Defendant No.2)

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **12-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of notice published as per the orders of the Hon'ble Court dated:15-10-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

SUMMONS

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE V ADD. CIVIL JUDGE (JUNIOR DIVISION): KAKINADA
O.S.No.643 of 2025

Between :
1) Gunda Mutyalarao
2) Gunda Sathibabu ..Plaintiffs
and
1) Kamireddy Anitha
2) Velugubantla Satyanarayana Murthy
3) Kamireddy Chakrarao ...Defendants

To,
Velugubantla Satyanarayana Murthy, S/o.Muniyya, aged 70 years, R/o.Door No.43-3-11, Vijaya Rice Mill area, Tilak Street, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District., Kakinada Junior Civil Judge Court Jurisdiction. **(Defendant No.2)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **12-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:15-10-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

మహారాజశ్రీ గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి, పెద్దాపురం వారి కోర్టులో
(మైనరు అయిన చెల్లె జాస్మిన్, వయస్సు 14 సం॥లు)
గార్డియన్ ఓ.పి.నెం.110 / 2025

పార్టీలు:
చెల్లె వేణి ...**పిటీషనరు**
మరియు
నిల్ ...**రెస్పాండెంటు**

పై పిటీషనరు మైనరు అయిన చెల్లె జాస్మిన్ కి గార్డియన్ గా నియమించమని మరియు సదరు మైనరు చెల్లె జాస్మిన్ తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనరు యొక్క అభివృద్ధి మరియు భవిష్యత్తులో సదరు మైనరు చదువులు వగైరాల ఖర్చులు నిమిత్తం అమ్ముటకు అనుమతి ఇవ్వమని దాఖలు చేసిన పై పిటీషన్ పై కోర్టులో ది.13-11-2025 వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషన్లో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరము ఉన్న మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట **ది.13-11-2025వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున నిర్ధారింపబడును.

మైనరు తాలూకు ఆస్థుల వివరములు

ఐయిటమ్ నెం.1:
కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, పెద్దాపురం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన సూరంపాలెం గ్రామ పంచాయితీకి చెందిన సూరంపాలెం గ్రామం తాలూకు జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 23/3రు లో య.0-23 ట్లు భూమి, ఆర్.యస్.నెం. 24 రు లో య.(0-12ట్లు, ఆర్.యస్. నెం.23/3సి రు లో య.0-15 ట్లు వెరశి య.0.50 ట్లు భూమికి యిందుకు హద్దులు
తూర్పు: దాట్ల సోమరాజు వగైరాల భూమి. **దక్షిణం:** కుంచే చిన విష్ణుమూర్తి గారి భూమి. **పడమర:** అల్లం సుబ్బలక్ష్మి గారు చెల్లే సామ్యూల్ రాజు గారు, బచ్చల హేమలత గార్లకు విక్రయించిన భూమి. **ఉత్తరం:** రోడ్డు.
సదరు హద్దుల మధ్య గల య. 0-50 ట్లు లేక 0-202 హెక్టార్లు భూమి...

ఐటమ్ నెం. 2:
కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన యర్రంపాలెం గ్రామ పంచాయితీకి చెందిన యర్రంపాలెం గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స.నెం.267/2బి ర పూరాయ.1-50 ట్లు లో పడమర వైపు య.1.00 ట్లు లేక 0.404 హెక్టార్లు భూమికి హద్దులు.
తూర్పు: చెల్లే సామ్యూల్ రాజుకు చెందచేసిన భూమి. **దక్షిణం:** చెల్లే వీరనాగమ్మ వగైరాల భూమి. **పడమర:** అల్లం వీరభద్రరావు గారి భూమి. **ఉత్తరం:** కొత్త రామమూర్తి గారి భూమి.
సదరు హద్దుల మధ్య గల య. 1-00 ట్లు లేక 0-404 హెక్టార్లు భూమి అందలి మామూలు మార్గములు, నీటి వనర్లు, ఈజిమెంటు హక్కులతో సహా....

శ్రీ జె.బి.యస్. బాపూజీ
శ్రీ యన్.కాశీ సోమేశ్వరరావు
అడ్వకేట్స్, డోర్ నెం.23-16-39/3, ఫ్లాటు నెం. 102, అమరావతి రెసిడెన్సీ, హరిపురం, రాజమహేంద్రవరం.
సెల్: 98664 72266